


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY

Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

ఆగస్టు 21 - 27, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 29 | పేజీలు : 10




# ఆంధ్రా యూనివర్సిటీలో స్టార్టప్ ఎకో సిస్టమ్‌ను ప్రారంభించండి

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వినతి

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చేనెలలో ఏయూను సందర్శించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డిని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆహ్వానించారు. విశాఖనగర పర్యటనలో భాగంగా ఏయూ స్నాతకోత్సవ మందిరంలో జరిగిన మైక్రోసాఫ్ట్ అప్‌స్కిల్లింగ్ ప్రోగ్రాం సర్టిఫికేట్ల ప్రధానోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వీసీ ఏయూలో టెక్ స్టార్టప్, ఫుడ్, ఫార్మ టెస్టింగ్ పరిశోధన కేంద్రాల ను ప్రారంభించడానికి రావాలని ఆహ్వానించారు. ఏయూలో విద్యార్థులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అవసరమైన మౌళిక వసతులను అభివృద్ధి చేయడం జరుగుతున్న విధానాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డికి వీసీ ప్రసాద రెడ్డి వివరించారు. ఏ విశ్వ విద్యాలయంలోను లేని విధంగా ఆంధ్రవిశ్వ విద్యాలయంలో యువతను ఆవిష్కర్తలుగా, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే విధంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.

మైక్రోసాఫ్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తం గా అందిస్తున్న కోర్సుల ఫలితంగా సైన్స్, ఆర్ట్స్, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతోంద న్నారు. ఏయూతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు సైతం వేలాదిమంది మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్‌ను పూర్తిచేసి లబ్ధిపొంద డం జరిగిందన్నారు. అనంతరం విశ్వవిద్యా లయం తరపును ముఖ్యమంత్రిని సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు.

# ఆన్‌లైన్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ



## విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించిన సీఎం జగన్

**ఏయూ న్యూస్, ఆగస్టు :** సీఎం శ్రీ వైయస్.జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చక్కటి చిరునవ్వులతో ఆప్యాయతలను పంచిపెడుతున్న ప్రతి చెల్లెమ్మకు, తమ్ముడికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వేదికపై ఉన్న మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రతినిధి నవతేజ్ సింగ్ పాల్ లింకడ్ ఇన్ ఇండియా ప్రతినిధి సాబా కరీం, కేబినెట్ సహచరులకు, విద్యార్థులకు, విశాఖ ప్రజ హృదయపూర్వక తరువాయి 6 లో



మైక్రోసాఫ్ట్, లింక్డ్ ఇన్ సంస్థలతో కలిసి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం దేశంలోని ఏ యూనివర్సిటీ చరిత్రలో నిర్వహించని విధంగా చేపట్టినందుకు సీఎంకు కృతజ్ఞతలు. గ్లోబల్ చాలెంజ్ ఎదుర్కొనేందుకు టెక్నికల్, నాన్ టెక్నికల్, సైన్స్, ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులకు శిక్షణ అందించారు . ఏయూలో గ్రాడ్యుయేట్లకు కచ్చితంగా రెండు నెలల ఇండస్ట్రియల్ ఇంటర్న్‌షిప్ నిర్వహిస్తున్నాం. ఫలితంగా క్యాంపస్ లోనే ఉద్యోగాలు పొందగలుగుతున్నారు. ఏయూలో స్టార్టప్ ఎకోసిస్టము ప్రవేశ పెడుతు న్నాం. టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మా , మెరైన్ ఇలా అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురానున్నాం

–ప్రొ.పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి , ఏయూ వైస్ ఛాన్సలర్

### అద్భుత అవకాశం వచ్చింది



మైక్రోసాఫ్ట్ వంటి సంస్థ ద్వారా శిక్షణ పొందడం అద్భుత అవకాశం , ఇంజనీరింగ్ పూర్తి చేసినా . సరైన నైపుణ్యాలు లేక పోతే ఉద్యోగం పొం దడం గగనమవుతోంది . ఈ తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం మాలాంటి విద్యా కుల కోసం ఈ తరహా గొప్ప కార్యక్రమాన్ని రూపక ల్పన చేయడం మా అదృష్టం . సర్టిఫికెట్ పొందాను . సీఎం సర్ . ఉద్యోగావకాశాలు కూడా వస్తున్నాయి .

– సాయికిరణ్,
ఆంధ్రాయూనివర్సిటీ విద్యార్థి

### ప్రతి విద్యార్థికి స్కిల్ డవలప్‌మెంట్ అవసరం



ప్రతి విద్యార్థికీ అవసరం మైక్రోసాఫ్ట్ అందిస్తున్న స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ అనేది ప్రతి గ్రాడ్యుయే తకు అవసరం. మన రాష్ట్రంలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ఉన్నా .. సంస్థ లకు కావాల్సిన స్కిల్స్ ఉం డటం లేదనే ఉద్దేశంతో వెనుకబడిపోతున్నాం. ఆ పరిస్థితి ఇకపై తలెత్తదు. ఈ శిక్షణ ద్వారా అందరికీ ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.

–బి.కౌషిక్,
వెల్ఫేర్ ఇంజినీరింగ్ కాలేజ్, విద్యార్థి

### ఉచితంగా విలువైన శిక్షణ



నైపుణ్య శిక్షణ సర్టిఫికెట్ ఉంటే ఇంజనీరింగ్ విద్యార్థుల తో సమానంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. కానీ వేలకు వేలు పెడితే తప్ప స్కిల్స్ నేర్చుకో లేం. కానీ సీఎం జగన్ సర్ మాలాంట్ విద్యార్థులకు చేయూతనిచ్చారు. రూ.30 వేలకు పైగా ఖర్చుతో నేర్చుకో వాల్సిన స్కిల్ డెవలప్ మెంట్ కోర్సును ఉచితంగా అందించి ... మాకు దిక్సూచిగా నిలిచారు. థ్యాంక్యూ సీఎం సర్

– నాగలక్ష్మి , విశాఖ ప్రభుత్వ
మహిళా డిగ్రీ కళాశాల

### జగనన్న మా కుటుంబ సభ్యుడు



అమ్మ ఒడి నుంచి విదేశీ దీవెన వరకు ప్రతి పథకాన్ని విద్యార్థుల కోసం అందిస్తూ మా కుటుంబ సభ్యుడిగా మారిపోయారు. అందుకే మీరు మాకు జగనన్న అయ్యారు. ఏయూలో ఇంక్యుబేషన్ సెంటర్ ద్వారా వనరులు పెంపొందిస్తూ. ఔత్సాహిక పారశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నందుకు విద్యార్థులందరి తరపు తెలియజేస్తున్నాం. మైక్రోసాఫ్ట్ అందించిన ఆన్లైన్లో వేల రూపాయల విలువైన సర్టిఫికెట్ ట్రైనింగ్ కోర్సును ఉచితంగా అందుకున్నాను .

తాడేపల్లి అచ్యుత్, ఏయూ ఎలక్ట్రికల్
డిపార్ట్‌మెంట్ విద్యార్థి




# ఏయూ తల్లితో సమానం

## లైఫ్ ఇచ్చింది యూనివర్సిటీయే : ఎ.రామకృష్ణ

**ఏయూ న్యూస్, ఆగస్టు :** ఆంధ్రా యూనివర్సిటీలో చదువుకొని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొనేవారు ఇంజినీరింగ్ విద్యార్థులే కాదు, ఆర్ట్స్ విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలు పొందగలరని నిరూపించారు. అడబాల రామకృష్ణ, ఇతను ఏయూలో ఎంఎ చదువుకొని, నిర్మాణరంగంలోనూ, రియల్ఎసేట్ రంగం లోనూ మకుటంలేని మహరాజుగా ఎదిగారు. ఈ వారం పూర్వ విద్యార్థితో ఒకమాటలో రామకృష్ణ స్వగతం ఏయూ లుక్స్ పాఠకుల కోసం.

### రామకృష్ణ బాల్యం

అడబాల రామకృష్ణ తూర్పుగోదావరి జిల్లా కడియం సమీపంలో చెముడులంకలో సెప్టెంబర్ 1 1959లో జన్మించారు. వీరి తల్లిదండ్రులు చినసుబ్బారావు, అమ్మాణి. తండ్రి చిన సుబ్బారావు 33 ఏళ్లు ఏకదాటిగా సర్పంచ్‌గా చేశారు.

### విద్యాభ్యాసం

కడియంలోనే ప్రాథమిక విద్య పూర్తి చేశారు. అనంతరం కడియం సమీపంలో ఉన్న కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో హైస్కూల్ విద్యా పూర్తి చేశారు. పదో తరగతి నుండి ఇంటర్ వరకూ రాజోలు గవర్నమెంట్ కాలేజీలో చదివారు. అనంతరం ఎస్.కె.వి.ఆర్. కాలేజి అమలాపురంలో బి.ఎ పట్టా పుచ్చుకున్నారు. ఆ తరువాత ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.ఎ హిస్టరీ (1983-85 బ్యాచ్)

ఆంధ్రా యూనివర్సిటీలో చదువుకున్నప్పుడే అన్నీ తెలిసాయని చెప్పారు. ఆంధ్రా యూనివర్సిటీ తనకు అమ్మలాంటిదని, ఏం చేసినా ఆంధ్రాయూనివర్సిటీ రుణం తీర్చుకోలేని ఎంతో ఆనందంగా తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీలో చదువుతున్నప్పుడే తనకు లోకం అంటే ఏమిటి, ఎవరితో ఎలా మెలగాలి, మంచి, చెడులు ఇంకా చాలా తెలుసుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో తనతో చదువుకొనే మసుమా బేగంతో పరిచయం ఐందని, ఆ పరిచం ప్రేమగా మారి పెళ్లి చేసుకున్నట్లు తెలిపారు. పెళ్లి ఐన తరువాత తనకు మొట్టమొదటి షెల్టర్ ఇచ్చింది కూడా ఆంధ్రా యూనివర్సిటే అని వివరించారు.



లా కాలేజి ప్రారంభ సమావేశంల మాట్లాడుతున్న రామకృష్ణ



కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి రంగయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు సత్యనారాయణ, బాలయోగి తదితరులు

### కుటుంబం నేపథ్యం

చదువు, పెళ్లి అనంతరం తాను వ్యాపార రంగంలో స్థిరపడినట్లు తెలిపారు. ముందుగా విద్యారంగంలో అడుగు పెట్టానని, అమలా పురంలో షిరిడీ సాయి విద్యా పరిషత్ లా కాలేజి(ఆంధ్రా యూనివర్సిటీ అనుబంధం) ప్రారంభించానని తెలిపారు. ఈ కాలేజ ప్రారం భోత్సవానికి అప్పటి కేంద్ర మంత్రి రంగయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు బాలయోగి, సత్య నారాయణ, అప్పటి వీసీ గోపాల కృష్ణ, జస్టిస్ పాండు రంగారావు, తదితరులు హాజరయ్యారన్నారు. అనంత రం తాను నిర్మాణ రంగం, రియల్ ఏస్టేట్ రంగాలలో స్థిరపడ్డాన న్నారు. తన ఏకైక కుమారుడు పవన్ అవధేష్ గాయత్రికాలేజీలో మెకానికల్ పూర్తయిన తరువాత యూకేలో కనస్ట్రక్షన్ మేనేజిమెంట్‌లో ఎంఎస్ పూర్తి చేవారు. ప్రస్తుతం నా వ్యాపార రంగం సంస్థ మ్యాప్ ఎవెన్యూస్‌లో తాను ఛైర్మన్‌గాను, తన కుమారుడు అవధేష్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నామని తెలిపారు. తన సతిమణి విశాఖలోనే జీవీఎంసీ, వుడా, ఆంధ్రా యూనివర్సిటీ, తదితర సస్థలలో గ్రూప్‌వన్ ఆఫీసర్‌గా సేవలందించారని, ఆంధ్రా యూనివర్సిటీలో కూడా పనిచేశారని, ప్రస్తుతం వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకొని గృహిణిగా స్థిరపడ్డారని తెలిపారు. మసుమా బేగమ్ ఏయూలో 1990లో ప్రొఫెసర్ వై శ్రీరామమూర్తి పర్యవేక్షణలో **ది రోల్ ఆఫ్ తెలగు ప్రెస్ ఇన్ క్విట్ ఇండియా మూమెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్** అనే అంశంపై ఎంఫిల్ చేశారు. అప్పటి గవర్నర్ కృష్ణకాంత్ చేతులమీదుగా అవార్డు అందుకు న్నారు. ప్రస్తుతం పీహెచ్‌డీ చేస్తున్నారు.

### వ్యాపారాభివృద్ధి

తాను విశాఖ ప్రధాన కేంద్రంగా మ్యాప్ ఎవెన్యూస్ పేరుతో భవన నిర్మాణం, రియలెస్టేట్ వ్యాపారం ప్రారంభించానని, తాను ఛైర్మన్‌గా, తన కుమారుడు అవధేష్ మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపారాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నానని తెలిపారు. ఇంతవరకూ 350 ఎకరాల్లో 21 లే ఔట్స్ వేసి విజయవంతంగా పూర్తి చేశాం. 2010 నుండి నిర్మాణ రంగంలో పూర్తి స్థాయిలో పనిచేస్తున్నామన్నారు. ఇంతవరకూ 16 బహుళ అంతస్తుల భవనాలు 80వేల స్క్వేర్ ఫీట్స్‌తో నిర్మించాం. నిర్మాణంలో రాజీ పడకుండా నాణ్యమైన కట్టడాలను అందించి అందరి మన్ననలు అందుకున్నామని తెలిపారు. ప్రస్తుతం మనోరమ థియేటర్ స్థానంలో అపార్ట్‌మెంట్స్ కడుతున్నాం. బీచ్ రోడ్డులోని 5.5 ఎకరా లలో 45 అంతస్తుల భవనం, కిర్లంపూడి, దసపల్లా, తిమ్మాపురంలలో సుమారు 5లక్షల స్క్వేర్ ఫీట్స్ తో ప్రాజెక్టులు నడుస్తున్నాయని వివరించారు.

### ఆతిథ్యరంగంలో ప్రవేశం

రుషికొండ బీచ్‌కు సమీపంలో ది హైవ్ అనే బోటిక్ హెటల్ నిర్మించాం. మరో రెండు నెలలో ఈ హెటల్ ప్రారంభిస్తాం. దీంతో తమ వ్యాపారం నిర్మాణ, రియల్ ఎస్టేట్ రంగాలతో పాటు, అతిథ్యరంగంలో కూడా అభివృద్ధి సాధించేలా కృషి చేస్తాం.

### సేవా కార్యక్రమాలు

తన తల్లిదండ్రులు అడబాల సుబ్బారావు అండ్ అమ్మాణీ ఛారిట బుల్ ట్రస్ట్, అండర్‌లో 1996లో "హెల్ప్" స్వచ్ఛంద సంస్థను ప్రారంభించారు. ఈ ట్రస్టు ప్రారంభం కార్యక్రమం ఏయూ టీఎల్ఎన్ సభా హాలులో ప్రారంభించినట్లు తెలపారు. ట్రస్టు తూర్పుగోదావరి, విశాఖపట్నం తదతర ప్రాంతాల్లో విద్యా, వైద్యరంగాలకు సంబం ధించిన సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 27 మంది విద్యార్థులు తమ ట్రస్టు ద్వారా ఉన్నత చదువులు చదువుతున్నారు. నలుగురు విద్యార్థులు ఇంజినీరింగ్, ఎంబీఏ ఎంఎస్ కోర్సులు విదేశాలలో చదువుతున్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు చాలా ఇష్టం, వాకర్స్ క్లబ్, వాల్టేర్ క్లబ్, గోల్ఫ్ క్లబ్, ఆఫీసర్స్ క్లబ్, ఫిలింనగర్ క్లబ్ తదితర వాటిలో సభ్యత్వం పొంది, వారు చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటున్నాం.

### ఏయూకు ఏం చేయడానికైనా సిద్ధమే

మొదట్లో చెప్పినట్లు ఆంధ్రా యూనివర్సిటీ అంటే నాకు అమ్మలాంటిది. అమ్మ అడగాలే గాని, ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నాను. ఏయూలో చదువుకొనే సివిల్ ఇంజినీర్, ఆర్కిటెక్చర్ విద్యార్థులు తమ సైట్‌లోకి వచ్చి ట్రైనింగ్ పొందేందుకు అవ కాశం కల్పిస్తాం. ట్రైనింగ్ సమయంలో కొంత స్టైఫండ్‌లాగా ఇస్తాము. వారి పనితనం నచ్చితే మా సంస్థలోనే ఉద్యోగం కూడా ఇస్తాం. ఆర్కిటెక్చర్ విద్యార్థులు మంచి డ్రాయింగ్ వేసి చూపితే దానిని తీసుకొనేందుకు కూడా వెనుకాడం. తమ సంస్థలో ప్రస్తుతం సుమారు 110 మంది ఇంజినీర్‌లు, స్టాఫ్ పనిచేస్తున్నారు.

బిఎ అంటే చాలా మంది చిన్న చూపు చూస్తున్నారు. కాని హిస్టరీ అనేది లేకపోతే ప్రస్తుతం, భవిష్యత్ లేనట్టే. బాగా చదువు కొనే వారికి ఏ సబ్జెక్ అయినా ఒకటే తాను ఆర్ట్స్ స్టూడేంట్‌నే యూనివర్సిటీలో ఎం.ఎ చదివాను. నేడు విశాఖ నగరంలో ప్రముఖ రియలెస్టేట్ వ్యాపారుల్లో తాను కూడా ఒకరిగా ఉన్నాను.



అడబాల రామకృష్ణ
మ్యాప్ ఎవెన్యూస్ ఛైర్మన్



ట్రాస్టు ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ



# టంగుటూరి సేవలు శ్లాఘనీయం



## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఘనంగా టంగుటూరి జయంతి వేడుకలు

ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్ర కేశరి టంగుటూరి ప్రకాశం పంతులు సేవలు శ్లాఘనీయమని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. ఆగస్టు 23న ఏయూ పరిపాలనా భవనంలో టంగుటూరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు దేశ స్వాతంత్ర్య సముపార్జనకు చేసిన కృషి, త్యాగాలను కొనియాడారు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అన్నారు. సైమన్ కమిషన్‌కు ఎదురెళ్లి, గుండె చూపించిన తెలుగు తేజం ప్రకాశం పంతులని అన్నారు. అందుకే ఆయనకు ఆంధ్ర కేసరి అని బిరుదు ఇచ్చారన్నారు. సమర్ధ పరిపాలన దక్షుడిగా గుర్తించి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు అందించిన ఘనత టంగుటూరి ప్రకాశం పంతులుకు చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎన్ఎస్ఎస్ డైరెక్టర్ ఆచార్య హరినాథ్, హెచ్ఆర్‌డి కేంద్ర డైరెక్టర్ ఆచార్య ఎన్ఎవి పాల్, ఆచార్య జానకిరామ్, ఆచార్య సుదర్శనరావు, ఎగ్జామినేషన్ డీన్ ఆచార్య డి.వి. ఆర్ మూర్తి, ఎ.ఆర్ రామచందర్, డాక్టర్ రమణా రెడ్డి, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమయ పాలన పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి



## ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్

ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్ర విశ్వవిద్యాలం దూర విద్య కేంద్రాన్ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా దూర విద్య కేంద్రంలోని పలు విభాగాలు పరిశీలించారు. ఉద్యోగుల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న సేవలు వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. సమయ పాలన, పారదర్శకతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి ఉద్యోగి విశ్వవిద్యాలయం ప్రతిష్టను పెంపొందించే దిశగా పనిచేయాలని సూచించారు. దూర విద్యా కేంద్రం ద్వారా అందిస్తున్న కోర్సుల్లో మరింత ఎక్కువ మందికి చేరువ కావాల్సిన అవసరం ఉందని ఈ దిశగా కేంద్రం ఆచార్యులు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆన్ లైన్ విధానంలో నిర్వహిస్తున్న కోర్సులపై మరింత ప్రచారం చేపట్టాలని తెలిపారు. అందరికీ ఉన్నత విద్యను చేరువ చేయూడానికి దూర విద్య కేంద్రం ఎంతగానో ఉపయోగంగా వారధిగా నిలుస్తోందని రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ పేర్కొన్నారు.



# మహిళా సాధికారత పోస్టర్ ఆవిష్కరణ




ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించ బోయే మహిళా సాధికారత సెమినార్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆగస్టు 23న రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మహిళా సాధికారిత గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. దీనిపై ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ఇటువంటి సెమినార్ నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఇటువంటి సెమినార్‌లు ప్రతి కాలేజీలోనూ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

విశ్వ విద్యాలయం కో-ఆర్డినేటర్ కె.రత్నకుమారి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహిళలు అన్ని రంగాలలోనూ ముందున్నారన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో మై రైట్స్ అండ్ మి, ఏజ్ ఎ లీడర్ హెర్ వరల్డ్ హెర్ ఓయిస్ అనే సెమినార్ ద్వారా మహిళా సాధికారతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓసి షరీఫ్, గైడ్ ఎం.కావ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## కామర్స్ విభాగంలో కాసు జలెక్ జడ్జికి డాక్టరేట్



ఏయూ న్యూస్, ఆగష్టు : ఆంధ్రవిశ్వ విద్యాలయం కాలేజి ఆఫ్ ఆర్ట్ అండ్ కామర్స్ మేనేజ్‌మెంట్ స్టడీస్ పరిశోధన చేసిన కాసు జిలెక్ జడ్జికి పీహెచ్‌డీ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్‌ను అందించారు. అనంతరం వివిధ దేశాలకు చెందిన పరిశోధకులు కాసు జలెక్ జడ్జ్‌ని అభినందించారు.

## ఆంగ్ల భాషా విభాగంలో జయప్రకాష్‌రెడ్డికి డాక్టరేట్



ఏయూ న్యూస్, ఆగష్టు : ఆంగ్లభాష బోధన పద్దతులపై చేసిన పరిశోధనకు గాను ఆంధ్ర యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి జయప్రకాష్ యాధవ్‌కు డాక్టరేట్ లభించింది. ఆంగ్ల విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ టి.నారాయణ పర్యవేక్షణలో ఈ పరిశోదన కొనసాగించారు. ఈ పరిశోధన గ్రంథం నేపాల్ దేశానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి జయప్రకాష్ యాదవ్ కు పిహెచ్‌డీ ప్రొసీడింగ్స్ ప్రదానం చేసి అభినందించారు.

## ఆంగ్ల భాషా విభాగంలో సరితా రాణికి డాక్టరేట్



ఏయూ న్యూస్, ఆగష్టు: ఆంధ్రవిశ్వ విద్యాలయం ఆంగ్లభాషా విభాగం పరిశోధక విద్యార్థి చుక్క సరితా రాణికి డాక్టరేట్ లభించింది. విద్యాశాఖ విభాగాధిపతి డాక్టర్ టి. షారోన్ రాజు పర్యవేక్షణలో ఇంపాక్ట్ ఆఫ్ టీచర్ ఐడెంటిటీస్ ఏయూ టీచింగ్ ప్రాక్టీస్, ఏ స్టడీ ఆన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ ఇన్ సెలక్టెడ్ సెకండరీ స్కూల్స్ ఇన్ విశాఖపట్నం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈమెకు డాక్టరేట్ లభించింది. సరితారాణికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి అభినందించారు.

# ఇంటర్నేషనల్ హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆశా ఇమ్మానుయేల్



ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్(ఎ) కెమిస్ట్రీ ఇంజినీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆశా ఇమ్మానుయేల్ రాజ్ అంతర్జాతీయ హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ చీఫ్ వార్డెన్ ఉత్తర్వులను ఆశా ఇమ్మానుయేల్ రాజ్‌కు వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో అందజేశారు. అనంతరం ఆయన అంతార్జాతీయ వసతి గృహం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీలో చదివే అంతర్జాతీయ విద్యార్థులకు వీసీ ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని, వారికి వసతి



సౌకర్యాలతో పాటు భోజన సదుపాయం కూడా కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా హాస్టల్ సిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఆశా ఇమ్యానుయేలు రాజ్‌కు అభినందనలు తెలిపారు.

# ఈ ఆచార్యురాలికి 95 ఏళ్లు

## అతి పెద్ద వయసు ఆచార్యురాలుగా గిన్నిస్ బుక్ ఎక్కనున్న ఆచార్య శాంతమ్మ

**ఏయూ న్యూస్, జూలై :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు డాక్టర్ చిలుకూరి శాంతమ్మ క్రమ శిక్షణ అంకిత బావం కృషి చూసి, ఆమె సహచరులు విద్యార్థులు విశ్మయానికి గురి చేస్తుంది. వివరాల్లోకి వెళితే ఆంధ్ర విశ్వ విద్యాయలం భౌతిక శాస్త్రం ప్రొఫెసర్ గా విధులు నిర్వహించి, 1989లో పదవీ విరమణ పొందారు. అప్పటికి ఆమె వయస్సు 60 ఏళ్లు. ఐనప్పటికీ మరళా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గౌరవ అద్యాపకురాలిగా చేరి, మరో 6 సంవత్సరాలు పనిచేశారు. ఆమె దిన చర్య ఉదయం 4 గంటలకు మదలవుతుంది. రోజు తరగతికి సంబంధించిన నోట్స్ ప్రిపేర్ చేసుకోవడం. అనంతరం తరగతిలో బోధన ఎలా చేయ్యాలనే అంశాలను మననం చేసుకుంటారు. ఈ నెపథ్యంలో విజయనగరం సెంచూరియన్ యూనివర్సిటీలో సీనియర్ ప్రొఫెసర్‌గా మరళా బాధ్యతలు చేపట్టారు. దీనికి కారణం సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు ఆమె శిష్యుడు కావడమే. ఆమె మరళా అధ్యాపక వృత్తిని చేపట్టారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన బోధన చేయడం ఆచార్య శాంతమ్మ దినచర్య. వైజాగ్ నుండి విజయ నగం ప్రతి రోజు 60 కిలోమీటర్లు ప్రయాణించి, పాఠాలు చెబుతుంటారు. ఆచార్య శాంతమ్మకు ఆచార్య వృత్తి అంటే చాలా ఇష్టం. యూఎస్, బ్రిటన్, కెనడా, స్పెయిన్ తో సహా అనేక దేశాలలో జరిగిన సదస్సులలో పాల్గొన్నా రు. అటమిక్ స్పెక్ట్రోస్కోపి, మాలిక్యులర్ స్పెక్ట్రోస్కో పిక్ సంబంధించిన విశ్లేషణ 2016లో వెటర్న్ సైంటిస్ట్స్ క్లాస్‌లో అనేక అవార్డులు బంగారు పతకాన్ని పొందారు. "ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, ప్రస్తుతం సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సరలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు నా విద్యార్థి" అని గర్వంగా చెబుతుం టారు. ఆచార్య శాంతమ్మకు పురాణాలు, వేదాలు, ఉపనిషత్తులపై కూడా



ఆసక్తి కలిగి ఉంటారు. భగవద్గీత – ది డివైన్ డైరెక్టివ్ అనే పుస్తకాన్ని రచించారు. ఇది భగవద్గీత స్లోకాలకు ఇంగ్లీష్ వెర్షన్. ఆచార్య శాంతమ్మ భర్త చిలు కూరి సుబ్రహ్మణ్య శాస్త్రి కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. అయన తెలుగు ప్రొఫెసర్‌గా ఉంటూ ఉపని షత్తులు గురించి పరిచయం చేశారు. యువ తరానికి ఉపయోగపడే అంశా లపై త్వరలో పుస్తకాన్ని విడుదల చేసేందుకు వాటిని అధ్యయనం చేస్తున్నారు.

### ఆచార్య శాంతమ్మ విద్యాభ్యాసం

1929 మార్చి 29న మచిలీ పట్నంలో ఆచార్య శాంతమ్మ జన్మించారు. 5 నెలల వయసులో తండ్రిని కోల్పోయారు. మేనమామ వద్ద తన బాల్యం అంతా కొనసాగింది. ప్రాథమిక విద్య, హైస్కూల్ విద్య మేనమామ సంరక్షణలో కొనసా గింది. అనంతరం ఇంటర్ మీడియట్ విశాఖపట్నం ఏవీఎన్ కాలేజీలో చదివారు. ఫిజిక్స్ చదవాలనే అభిరుచి మేరకు బీఎస్‌సీ హానర్స్ చదివారు. 1945లో మహరాజ విక్రమదేవ్ వర్మ భౌతిక శాస్త్రంలో బంగారు పతకాన్ని అందుకు న్నారు. ఆమె ఆంధ్రా యూనివర్సిటీ నుండి మైక్రో వేవ్ స్పెక్ట్రోస్కో పిలో డీఎస్‌సి(పీహెచ్‌డీకి సమానం) పూర్తి చేశారు.

### చేసిన ఉద్యోగాలు... చేపట్టిన బాధ్యతలు

ఆ తరవాత ఆంధ్ర యూనివర్సిటీలో కాలేజి ఆఫ్ సైన్స్‌లో ఫిజిక్స్ లెక్చరర్‌గా చేరారు. లెక్చరర్ నుండి ప్రొఫెసర్ వరకూ అన్ని బాధ్యతలు చేపట్టారు. కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ రీసర్చ్ (సీఎస్ఐఆర్) యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూ.జి.సి) డిపార్ట్ మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(డిఎస్‌టీ) వంటి కేంద్ర ప్రభుత్వ విభాగాల లో ఆచార్య శాంతమ్మ పరిశోధ నాత్మక ఇన్‌ఛార్జిగా పనిచే శారు. 95 ఏళ్ల వయసులో కూడా ఆమె చెప్పే పాఠాలను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా వింటారు. 95 ఏళ్ల వయసులో కూడా ప్రొఫెసర్‌గా విద్యా ర్థులకు పాఠాలు బోధిస్తూ గిన్నిస్ బుక్‌కూడా ఎక్కనున్నారు.

### పరోపకారమే పరమావధి

ఆమెకు బోధన ఒకటే కాదు పరోపకారం ఆమె ప్రవృత్తి. ఆమె అద్దె ఇంట్లో ఉంటూ సొంత ఇంటిని వివేకానంద మెడికల్ ట్రస్ట్‌కి విరాళంగా ఇచ్చారు.



ప్రొఫెసర్ శాంతమ్మ





ఆచార్య శాంతమ్మ తో ఆత్మీయ సమాలోచన ఆంధ్ర విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విశ్రాంత ఆచార్యులు ఆచార్య శాంతమ్మ గారు ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు 95 ఏళ్ల వయసులో ఎంతో ఉత్సాహంగా బోధన పరిశోధనలలో చురుకైన భూమిక పోషిస్తున్న నిత్య అధ్యాపకురాలు ఆచార్య శాంతం మనం ఏయూ అధికారులు గౌరవపూర్వకంగా కలిశారు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి విచ్చేసిన ఆమెను %ఖుబ% ఉపకులపతి ఆచార్య పి వి జి డి ప్రసాద్ రెడ్డి డాక్టర్ ఆచార్య కె. సమత రిజిస్టర్ ఆచార్య వి కృష్ణ మోహన్ అకాడమిక్ డీన్ ఆచార్య ఎన్ కిషోర్ బాబులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆచార్య శాంతమ్మ పుస్తకాన్ని ఏయూవిసి ప్రసాద్ రెడ్డికి బహుకరించారు.

# భారతీయ విద్యా కేంద్రం 65 సంవత్సరాలుగా జాతీయవాదం

వారం వారం
అనుబంధ కళాశాలల ప్రగతి

ఈవారం బీవీకే కళాశాల

● గుణాత్మక విద్యను అందించడంలో గణనీయమైన కృషి ● సామాజిక సేవే ప్రధాన బాధ్యత



ఏయూ న్యూస్, ఆగస్టు : విశాఖ నగరంలో అందరికీ విద్య అందుబాటులో తెచ్చేందుకు భారతీయ విద్యా కేంద్రం కళాశాలను ఏర్పాటు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఈ కళాశాల నిర్వహిస్తున్నారు. నాక్ గ్రేడ్ - బి++ కలిగి ఉంది. ఉన్నత విద్య చదివేందుకు కోచింగ్ ఇస్తూ, విద్యార్థులకు మార్గదర్శకంగా



తరగతులు ప్రారంభానికి ముందు విద్యార్థుల ప్రార్థన




బీవీకే కాలేజిలో ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌అభినందనలు





విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

ఇక్కడ చదివిన విద్యార్థులు వివిధ హోదాల్లో అధికారులుగాను, ప్రజా ప్రతినిధులుగాను, సాహితీవేత్తలుగా ప్రసిద్ధి గాంచారు. భారతీయ విద్యా కేంద్రం గత 65 సంవత్సరాలుగా జాతీయవాదం మానవతా దృకృథం, సామాజిక సేవ, సామాజిక బాధ్యత, వ్యక్తి నిర్మాణం తెలియజేస్తూ, చదువు నేర్పడంలో గణనీయమైన కృషి చేస్తుంది. ఇక్కడ విద్యార్థులకు క్రమశిక్షణ కలిగిన విద్య అందించడంలో అద్యాపకుల బాధ్యత ఎంతో ఉంది. విద్యార్థులకు ఆధ్యాత్మిక నైతిక మానవీయ విలువలు పెంచే విధంగా ఇక్కడ చదువు చెపుతున్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత కల్పించడంలో గొప్పపాత్ర పోషిస్తున్నారు. కళాశాలలో తరగతి గది బోధన విహార విజ్ఞాన యాత్రలు, సదస్సులు, సైన్స్ ఫెయిర్ కాంపిటేటివ్ పరీక్షలు నైపుణ్యంపై శిక్షణ,

కళాశాల ప్రాముఖ్యత పొందింది. అలాగే ప్రపంచ వ్యాప్తంగా వివిధ దినోత్సవాలు, కవులు, జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. కళాశాలలో ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, క్రీడల్లో శిక్షణ ఇప్పిస్తూ, యూనివర్సిటీ సౌత్ ఇండియా ఆల్ ఇండియా స్థాయిలో ఎంపికవుతున్నారు. అలాగే అంతర రాష్ట్ర స్థాయి, సాప్ అసోసియేషన్ ద్వారా కూడా క్రీడల్లో శిక్షణ పొందుతూ ప్రతిభ సాధిస్తున్నారు. ఈ నెపథ్యంలో ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులతో క్రీడాకారులు ప్రశంశలు పొందుతున్నారు. కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. విద్యార్థులు సామాజిక సేవ, దేవాలయాలు శుభ్రం చేసే కార్యక్రమాలు, బీచ్ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు ఏర్పాటు, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో ఎన్.ఎస్.ఎస్ శిబారాలు ఏర్పాటు చేసి, ఆప్రాంతంలోని ప్రజలకు అక్షరాస్యత, పారిశుధ్యం,



విద్య, వైద్యం, ప్రభుత్వ పథకాలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో సాంకేతిక కోర్సులలో శిక్షణ నిర్వహిస్తూ వివిధ కార్పొరేట్ సంస్థల్లో ఉపాధి పొందుతున్నారు. కళాశాలలో మన సంస్కృతి సంప్రదాయాలు తెలియపరిచే విధంగా విద్యార్తులకు వివిధ పండుగలపై అవగాహన కల్పించడం, సంక్రాంతి, దసరా, దీపావళి, వినాయక చవితి, ఉగాది తదితర పండగలపై విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా రంగవల్లులు, సాంప్రదాయ దుస్తులతో ప్రదర్శన, నృత్యాలు, సంగీతం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సంగీతం, నృత్యాలలో కూడా శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు టెలివిజన్, రేడియో కార్యక్రమాలలో సంగీత కార్యక్రమాల్లో పాల్గొని బీవీకే కాలేజికి మంచి గుర్తింపు తీసుకు వస్తున్నారు. ఏడాదిలో 3 నెలలకు ఒకమారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థుల యొక్క అకడమిక్ ప్రతిభను వివరిస్తారు. బీవికే



పేరెంట్స్ మీటింగ్‌కు హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు

కళాశాలలో చదివిన విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఉపాధి కల్పించే విధంగా ఎంప్లాయిబులిటీ స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి, ఆంధ్ర ప్రదేశ్ స్కిల్ డవప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఎం.ఎన్.సి సంస్థల్లో ఉపాధి కల్పించిన ఘనత బి.వి.కె కాలేజికే దక్కుతుంది. 2020-21లో విప్రోలో హిమజ, అఖిల్, టీసీఎస్‌లో సతీష్, తదితర విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందారు. కాగ్నిజెంట్‌లో కూడా దీప్తికి ఉద్యోగం లభించింది. ఇన్‌ఫోసిస్ లో అలేఖ్య, మాధురి, గోవిందరావు, వైష్ణవిదేవి, కావ్యశ్రీ తదితర విద్యార్థులు ఉపాధి పొంది కళాశాలకు మంచిపేరు తెచ్చారు. బి.వి.కె. కళాశాలలో ఛైర్మన్‌గా ప్రొఫెసర్ పి.ఎస్. అవధాని, ప్రిన్సిపాల్ డాక్టర్ జె.వి.ఎస్.కె.వి కళ్యాణి, కరస్పాండెంట్‌గా వై శ్రీధర్ వ్యవహరిస్తూ విద్యార్థులు, కళాశాల అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్నారు.



కరాటేలో ఆలిండియా స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన క్రీడాకారిణికి ట్రోఫి అందజేస్తున్న సినీ నటుడు సుమన్

మరిన్ని ఫోటోలు 6వ పేజీలో



[illegible]





# ఆన్‌లైన్‌లో మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ

## విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించిన సీఎం జగన్

▶▶ మొదటి పేజీ తరువాయి

అభినందనలు. రాష్ట్ర విద్యావ్యవస్థలో ఇవాళ చాలా గర్వకారణమైన రోజు. సుమారు 35,980 మంది విద్యార్థులు మైక్రో సాఫ్ట్ అప్ స్కిల్లింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నారు. దేశంలో ఈ తరహా కార్యక్రమంలో ఇదే మొట్టమొదటిది. ఈ రకమైన సర్వీసు మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థ కల్పించడం మునుపెన్నడూ లేదు. మైక్రోసాఫ్ట్ టెక్నికల్ అసోసియేట్స్‌గా క్వాలిఫై అయి, సర్టిఫికేట్లు సాధించిన విద్యార్థులందరికీ నా అభినందనలు. ఉద్యోగాల సాదనే ధ్యేయంగా నైపుణ్యాలను పెంచే పాఠ్యప్రణాళికను తీర్చిదిద్దాం. కోర్సులను అందిస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా 1.62 లక్షల మంది విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ సర్వీసెస్, అజ్యూరి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా ఎనాలసిస్, నైట్ వర్కింగ్, వెబ్ డిజైనింగ్, ఐఓటీ వంటి 40 కోర్సుల్లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చేందుకు మైక్రోసాఫ్ట్ ముందుకు వచ్చింది. ఈ కోర్సులు మన పిల్లలకు ఉద్యోగాల సాధనకు ఉపయోగపడ^తాయి. దాదాపుగా రూ .30 వేలు ఖర్చు చేస్తేకాని ఈ ఇలాంటి శిక్షణ రాదు. అంటే దాదాపు రూ.455 కోట్ల విలువైన శిక్షణను యువతకు ఉచితంగా అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం చాలా సానుకూలంగా ముందడుగు వేసింది. మైక్రోసాఫ్ట్ దర్శించింది. కంపెనీకూడా చాలా ఉదారంగా ముందుకు వచ్చింది. కేవలం రూ.32 కోట్లకు శివగా, ఇచ్చింది. ఈ డబ్బును కూడా ప్రభుత్వం సమకూర్చింది. దీనివల్ల పిల్లలు ఉచితంగా శిక్షణ అందుకున్నారు. ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా ప్రాథమిక విద్య నుంచి కూడా ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టాం. వీటితో పాటు అమ్మ ఒడ , నాడు -నేడు, విద్యాకానుక, గోరుముద్దల సంపూర్ణ పోషణం వంటి పథకాలను ప్రాథమిక పాఠశాల విద్యలో అందిస్తున్నా . విద్యాదీవెన, వసతి దీవెన ఉన్నత విద్యను అభ్యసించే వారికి అందిస్తున్నాం . చదువుకునే వారికి అన్ని రకాలుగా సమగ్ర సహాయ సహకారాలు అందిస్తున్నాం.

భవిష్యత్తు పోటీని తట్టుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నాం. ఇంజనీరింగ్, గ్రాడ్యుయేట్ విద్యార్థుల పాఠ్య ప్రణాళికను జాబ్ ఓరియెంటెడ్ గా తీర్చిదిద్దాం. 10 నెలల పాటు ఇంటర్న్ షిప్ తప్పనిసరి చేశాం. జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను కూడా ప్రవేశపెడుతున్నాం . వీటెక్ హానర్స్ లాంటి కోర్సులను అందిస్తున్నాం. ఉన్నత విద్యా రంగంలో ఈ తరహా మార్పులకు శ్రీకారం చుట్టాం, పరిశ్రమలకు అవసరమైన విధంగా విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నాం. వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తు న్నాం. మాసివ్ ఓపెన్ ఆన్ లైన్ కోర్సులను కూడా అందిస్తున్నాం . దేశంలో తొలిసారిగా, అండర్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో 2020-21 నుంచి నాలుగేళ హానర్స్ కోర్సును ప్రవేశపెట్టాం, నైపుణ్యాభివృద్ధితో పాటు పరిశోధన దిశగా వీటిని అందిస్తున్నాం. ఆన్ లైన్ లెర్నింగ్ కోసం డెవలప్డ్ లెర్నింగ్ మేనేజిమెంట్ సిస్టంను ప్రవేశపెట్టాం. ఇందులో భాగంగా 2500, వీడియో పాఠాలు, 51 అడియో బ్రాడ్ కాస్టను కూడా ఎల్ ఎంఎస్ పోర్టల్లో అందుబాటులో ఉంచాం. ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ కనెక్ట్ ఉన్నత విద్యాశాఖ ఒక పోర్టను ప్రారంభించింది. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పించడం కోసం ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ కనెక్ట్ పేరుతో ఏర్పాటు చేసిన ఈ పోర్టల్లో ఇప్పటివరకు 1,65,341 మంది రిజిస్టర్ చేసుకున్నారు. ఇప్పటికే నాస్కాం ఫ్యూచర్ స్కిల్స్, స్మార్ట్ బ్రిడ్జ్, సేల్స్ ఫోర్స్, ఎడ్యుస్కిల్స్ ఫౌండేషన్ వంటి వివిధ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నాం.

ఇప్పటివరకు 505 లక్షలమంది విద్యార్థులు 13 కంపెనీలతో ఇంటర్న్‌షిప్ మ్యాస్ చేశాం. ఇవన్నీ వినీలో విద్యార్థులకు సానుకూల వాతావరణాన్ని కల్పిస్తాయి. మల్టీ నేషన్ కంపెనీలు కూడా మన విద్యార్థులవైపు ఆసక్తి చూపిస్తాయి. సర్టిఫైడ్ కోర్సులతో, మైక్రోసాఫ్ట్ తో పాటు మిగిలిన కంపెనీలు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. విద్యలో విప్లవాత్మక మార్పులు. ఈ రోజు విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రతి విద్యార్థి కూడా చదువుకోవాలి . బాగా చదువుకుంటేనే పేదరికం నుంచి బయటకు మంచి బయటకు వస్తారు . పాఠ్యప్రణాళికలో మార్పులు తీసుకు వచ్చాం. అది ఉద్యోగాలు, కల్పించేదిగా ఉందా లేదా అన్నది చూసి, మార్పులు తీసుకురావాలన్న తపనతో సీఎం స్థాయి నుంచి కింది స్థాయి వరకూ మనసు పెట్టి ఆలోచన చేస్తున్నాం. ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాం . ఇవాళ ఏపీలో ఒక చేతన చూపిస్తున్నాం. ఏపీలో డీఈఆర్ మారాలి. 23 సంవత్సరాల వరకు ఎంతమంది పిల్లలు కాలేజీలలో, చేరుతున్నారన్నది బ్రిక్స్ ( బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ అమెరికా) దేశాలతో మనం సాధారంగా పోల్చుతాం. వాటితో పోల్చితే ఎంతమంది 15 -23 యేళ్ల మధ్యలో కాలేజీల బాటపడుతున్నారో చూస్తే మన దేశంలో ఆ సంఖ్య 26 లేదా 27 శాతం కనిపిస్తుంది. మిగిలినవాళ్లు ఎందుకు కాలేజీల్లో చేరడం లేదో గమనిస్తే కారణం ఇక్కడ చదువుకునే స్థోమత లేకపోవడమే. ఇలాంటి ప్రతి అంశాన్నికూడా కుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటున్నాం.

బడులకు పోయేటప్పటికి అక్కడ మౌలిక సదుపాయాలు సక్రమంగా లేకపోతే పిల్లలు బడికి పోయినా ఉపయోగం ఉండదు. పుస్తకాలు యూనిఫాం కొనుక్కోవడానికి తల్లిదండ్రులు ఇబ్బంది పడకూడదని విద్యా కానుక కింద వారి కావాల్సినవన్నీ సమకూర్చాం మిడ్ డే మీల్క్వాలిటీని పెంచాం. గోరుముద్ద నాణ్యత కూడా పెంచేలా చర్యలు ఇంటర్ అయ్యాక ప్రతి పిల్లాడు కూడా పై చదువులు చదవాలని విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను తీసుకు వచ్చాం. ప్రతి త్రైమాసికానికి కూడా విద్యా దీవెన ఇస్తున్నాం. క్రమం తప్పకుండా ప్రతి ఏటా రెండుసార్లు వసతి దీవెన ఇస్తున్నాం. ఇవన్నీ ఒకవైపున చేస్తూనే పాఠ్యప్రణాళికలో రూపు రేఖలు మారుస్తున్నాం. చదువుకున్న డిగ్రీకి ఉద్యోగం వచ్చే విదంగా అడుగులు వేశాం. ఆన్లైన్ ద్వారా సెల్ఫ్ సర్టిఫికేషన్ పెట్టాం. ప్రతి విద్యార్థికి ఇంటర్న్ షిప్ మాండేట్ చేశాం. ఇవన్నీ కూడా ఎందుకు చేస్తున్నామో ఆలోచన చెయ్యాలి. ఈ రోజు మైక్రోసాఫ్ట్ సర్టిఫికేషన్ ద్వారా దాదాపు 34 వేల మంది పిల్లలకు ఉద్యోగాలు వచ్చే అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. మీ అందరికి మనస్ఫూర్తిగా మంచి జరగాలని, దేవుడు ఇంకా మంచి చేయాలని అందరికీ శుభాకాంక్షలు తెలియ జేస్తూ సెలవు తీసుకుంటున్నానని సీఎం వై.యస్.జగన్ మోహన్ రెడ్డి తన ప్రసంగం ముగించారు ఈ కార్యక్రమంలో ఉప ఉప ముఖ్యమంత్రి/ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాకు) బూడి ముత్యాలనాయుడు, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, టీటీడీ చైర్మన్ పై వి.సుబ్బారెడ్డి, మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు , పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు .







స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ నాయకుల వేషధారణలో బీవీకే విద్యార్థులు



విశాఖ రామకృష్ణ బీచ్‌లో క్లీనింగ్ చేస్తున్న బీవీకే కాలేజ్ సిబ్బంది విద్యార్థులు తదితరులు



**Name :** L. Madhuri
**Group :** B.SC , MSCS
**Hall Ticket Number :** 807562989164.
**Selected Company :** INFOSYS
**Job role :** Operation Executive.
**Salary :** Negotiable



**Name :** K. Govind Rao
**Group :** B.SC , MPCS
**Hall Ticket Number :** 809111669894
**Selected Company :** INFOSYS
**Job Role :** operation executive
**Salary :** Negotiable



**Name :** U. Vaishnavi Devi
**Group :** B.SC , MPCS
**Hall Ticket Number :** 718128105085
**Selected Company :** INFOSYS
**Job Role :** operation executive
**Salary :** Negotiable



**Name :** Y. Alekhya
**Group :** B.SC , MPCS
**Hall ticket number :** 718128105087
**Selected Companies :** INFOSYS, TCS, WIPRO
**Infosys job role :** operation executive
**Salary :** Negotiable



అంతర్జాతీయ జంతువుల దినోత్సవం సందర్భంగా ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాలలో బీవీకే విద్యార్థులు



**Name:**v.kavyasree
**Group:**bsc(mpcs)
**Hall ticket number:**718128105086
**Company name:** TCS
**Job role :** Graduate Trainee
**Salary :**1.9 Lakh per annum







# ఏయూ నుంచి ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులు

## ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి







ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్రవిశ్వవిద్యాలయం నుంచి మూడు నెలల కాల వ్యవధితో అందించే ఆన్‌లైన్ సర్టిఫికేట్ కోర్సులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన సిఎస్‌సి అకాడమీ సౌజన్యంతో ఈ కోర్సులను ఏయూ నిర్వహిస్తుంది. బుధవారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో నూతన కోర్సులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి లాఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నైపుణ్యాలను అందించే కోర్సులను, కార్యక్రమాలను ఏయూ అందిస్తుందన్నారు. తద్వారా వ్యక్తుల సామర్థ్యాలను మెరుగుపరచడం, మెరుగైన అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ

ఆధారిత, గ్రామీణ భారతావనికి ఆధారంగా చేసుకుని కోర్సులను రూపకల్పన చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రజలకు కొంతమేర నైపుణ్యాలను జోడిస్తే వారు అద్భుతాలు చేస్తారన్నారు. భారత దేశ యువత నేడు ప్రపంచానికి పెద్ద వనరుగా నిలుస్తున్నారన్నారు. జపాన్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు ఏయూతో భాగస్వామ్యం చేసుకోవడానికి ఆసక్తి వ్యక్తం చేసాయన్నారు. దీనికి సంబంధించిన అవగాహన ఒప్పందాలు త్వరలో చేసుకోవడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ప్రపంచంలో మెదటి 50 విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలుస్తున్న యూనివర్సిటీ ఆఫ్ వెస్టన్ ఆస్ట్రేలియా ఏయూతో ఎంఓయూ చేసుకుంటోందన్నారు.డిజిటల్ విధానంలో కోర్సులను అందించడం నేడు ఎంతో అవసరమన్నారు. భవిష్యత్తులో ఏయూ దూరవిద్య కేంద్రం పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో కోర్సులను అందించే విధంగా రూపాంతరం చెందాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, సిఎస్‌సి అకడమిక్ హెడ్ వివేక్ కుమార్, టాలెంట్ ఎడ్జ్ సిఈఓ, ఎం.డి నీలేష్, ప్రకాష్, డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# యువత విరివిగా రక్తదానం చేయాలి

## ఆగస్టు 27న మెగా రక్తదాన శిబిరం

ఏయూ న్యూస్, ఆగస్టు : యువత విరివిగా రక్తదానం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అన్నారు. ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 27న నిర్వహించనున్న రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి. కృష్ణవేణి, వినోద్ బాలు, మాణిక్య కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆరోగ్యంగా జీవించాలి



## ఆహారపు అలవాట్లు ఆరోగ్య జీవనానికి మార్గం చూపుతాయి రెక్టార్ ఆచార్య కె.సమత

ఏయూ న్యూస్, ఆగస్టు : విద్యార్థులు ఆరోగ్య వంతంగా జీవనం సాగించాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. గురువారం ఏయూ అంతర్జాతీయ విద్యార్థుల వసతిగృహంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లు ఆరోగ్య జీవనానికి మార్గం చూపుతాయన్నారు. ప్రతీ విద్యార్థిని పోషకాహారం తీసుకుంటూ వ్యాధులకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి విశ్వవిద్యాలయం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కోవిడ్ సమయంలో సైతం ఉచితంగా విదేశీ విద్యార్థులకు వాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెడికవర్ ఆసుపత్రి వైద్యులు సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, మదుమేహం, ఈసిజి, థైరాయిడ్, పిసిఓడి, స్త్రీల సమల్యపై పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్ డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, వార్డెన్ డాక్టర్ రాజమాణిక్యం, డీన్ ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు, మెడికవర్ ఆసుపత్రి డిఎంఓ డాక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

ఏయూ లుక్స్
తెలుగు వార పత్రిక
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
ఏయూ సమాచారం కోసం ఏయూ లుక్స్ చదవండి

# ఏయూ తెలుగు విభాగం పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఏయూ న్యూస్, ఆగస్టు :ఆంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు విభాగంలో 1978–80 మధ్య యం ఏ తెలుగు చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయబడింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి తెలుగు విభాగ పాఠ్యనిర్ణాయక సంఘ అధ్యక్షులు ఆచార్య అయ్యగారి సీతారత్నం అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా 1978–80 బ్యాచ్ పూర్వ విద్యార్థులైన ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి,ఆచార్య కె మలయ వాసిని హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి లో గురుశిష్యుల సంబంధం వీడదీయరానిదని,వారిద్దరిదీ ఏక శరీరంఅని పూవుకు తావివలె అంటిపెట్టుకొని వికశిస్తుంటారని అటువంటి ఏక శరీరాన్ని విడదీసి చూపటం సాధ్యం కాదన్నారు. అంతేగాకుండా సంస్కారయుతమైన గురువు ద్వారా శిష్యుడు గురువును మించిన శిష్యుడుగా పేరుతెచ్చుకుంటాడని,ఆధునిక సాంకేతిక పర్జ్ఞినం పెరిగినా గురువు లేని విద్యాబోధన చెవిటి వాడు ముందు శంఖం ఊదినట్లుగా,గ్రుడ్డివాడి ముందు దివిటీ వెలిగించినట్లు నిరుపయోగంగా ఉంటుందని తెలియజేసారు. మరో ముఖ్య అతిథి గా విచ్చేసిన 1978–80 బ్యాచ్ పూర్వ విద్యార్థి ఆచార్య కె మలయవాసిని మాట్లాడుతూ ప్రపంచంలో శిష్యులను మించిన సంపద లేదని గురువు కి ఉపమానం చెప్పటానికి ప్రపంచంలో ఏదీసాటి రాదని, విశేషమైన గురు శిష్య పరంపర అమోఘమైనదని గుర్ఞ్ఞాన సంపదతో దీపం వెలిగిస్తే శిష్యులు అనంతదీపాలతో జ్ఞానసంపదను విస్తరిస్తారన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ చిన్న పిల్లలా మారి ఆనందడోలకల్లో మునిగితే లారు. ఈ సమావేశానికి సమన్వయకర్తగా చెన్నై నుండి వచ్చిన పూర్వవిద్యార్థి జగన్నాథ స్వామి వ్యవహారించారు. డాక్టర్ బీరం సుందరరావు వందన సమర్పణ చేసారు. తమ బ్యాచ్ విద్యార్థులలో ఆచార్యస్థానాన్ని అలంకరించిన ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రిని, ఆచార్య కె మలయవాసినిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డాక్టర్ బూసి వెంకట స్వామి, డాక్టర్ పెంద్యాల లావణ్య, శ్రీ ఆతుకూరి వెంకటేశ్వర్లు(యోగి) పాల్గొన్నారు.

## ఎం.ఎస్సీ బయో కెమిస్ట్రీ మొదటి సెమిస్టర్ 1-1 స్పెషల్ ఫలితాలు



ఏయూ న్యూస్ (ఆగస్టు) : ఎంఎస్సీ బయో కెమిస్ట్రీ మొదటి సెమిస్టర్ 1–1 స్పెషల్ ఎగ్జామినేషన్ పరీక్షలు ఆగస్టు లో జరిగాయి. ఈ పరీక్ష ఉత్తీర్ణత ఫలితాలను ఏయూ వెబ్సైట్లో విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ఎం.ఎస్సీ బయో కెమిస్ట్రీ థర్డ్ సెమిస్టర్ 2–1 స్పెషల్ ఎగ్జామినేషన ఫలితాలు, ఎం.ఎస్సీ బయోటెక్నాలజీ మొదటి సెమిస్టర్ 1–1 రీవాల్యుయేమిషన్ ఫలితాలు, ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ మొదటి సెమిస్టర్ 1–1 రీవాల్యుయేషన్ ఫలితాలు. ఎం. ఎస్సీ జియోగ్రఫీ మొదటి సెమిస్టర్ 101 రీవాల్యుయేషన్ ఫలితాలు. ఎల్ఎల్బి మూడవ సంవత్సరం సెమిస్టర్ 2–1 పునః మూల్యాంకనం ఫలితాలు, ఎల్ఎల్బి ఐదవ సంవత్సరం మూడవ సెమి స్టర్ 2–1 పునః మూల్యాంకనం ఫలితాలు ఏయూ వెబ్సైట్లో ఉంచినట్లు ఎగ్జామినేషన్ అధికార్లు ప్రకటించారు.

## గాంధీయన్ స్టడీ సెంటర్‌లో ఉపన్యాసాలు



ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్రా యూనివర్సిటీలోని గాంధీయన్ స్టడీస్ సెంటర్‌లో "వాప్స్ ఆఫ్ గాంధీ: ఎ బౌద్ధ దృక్పథం" మరియు "గాంధియన్ థాట్ అండ్ పీస్" అనే అంశంపై రెండు ఉపన్యాసాలు జరిగాయి. ఎస్‌డబ్ల్యూ ఎన్ తక్షశిల, శ్రీలంక నుండి బౌద్ధ పండితు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ మరియు బుద్ధుడు ఇద్దరూ ప్రేమ ద్వారా ద్వేషాన్ని అధిగమించవచ్చని మరియు ప్రేమ మరియు కరుణ ద్వారా శాంతిని పొందవచ్చని ప్రచారం చేశారని అన్నారు. మహాత్మాగాంధీ ప్రమాణాలు బౌద్ధ సిద్ధాంతాలకు చాలా సమానంగా ఉన్నాయని ఆమె అన్నారు. గాంధీ అహింసా, సత్యాన్ని పాటించడం మొదలైన నైతిక సూత్రాలను అనుసరించారు. వేదాంత సంస్థకు చెందిన శ్రీ ఎస్వీ సత్యనారాయణ గాంధేయ చింతన మరియు శాంతి అనే అంశంపై ఉపన్యాసం చేస్తూ నిస్వార్ధ జీవన విధానం శాంతికి దారితీస్తుందని అన్నారు. సభకు గాంధీయన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ అధ్యక్షత వహించారు. డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ తదితరులు మాట్లాడారు.

## వీసీ తో ఇగ్నో రీజనల్ డైరెక్టర్ సమావేశం




ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.వి.జి.డి. ప్రసదరెడ్డితో ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ(ఇగ్నో) విశాఖపట్నం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ బోనుపాటి ధర్మారావు బేటీ అయ్యారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికి అభినందనలు తెలిపారు. అకడమిక్ పరంగా చేపట్టే కార్యక్రమాల విషయమై చర్చించారు.

### వీసీతో సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్

## సంస్థ జనరల్ మేనేజర్ బేటీ

ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని విశాఖపట్నం ప్రాజెక్టు సినర్జీస్ కాస్టింగ్ లిమెటెడ్ సంస్థ జనరల్ మేనేజర్ దేవరాపల్లి రమేష్‌బాబు వీసీ ఛాంబర్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్టార్ట్అప్ ప్రాజెక్టులు ఎంతో సమర్ధవంతంగా నిర్వహించి, ప్రతిభ సాధించి, అవార్డులు పొందుతున్నారని, వైస్ ఛాన్సలర్‌కు అభినందనలు తెలిపారు. వర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు అభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రశంసించారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నైపుణ్యంపై శిక్షణ అందిస్తున్నామని, అలాగే నూతన కోర్సులు అందిస్తున్నామని పేర్కొన్నారు.



## వీసీతో ఎన్‌సీసీ అధికారుల సమావేశం



ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని తెలంగాణ అండ్ ఆంధ్రా ఎన్‌సీసీ డిప్యూటీ జీఓసీ కె. బ్రిగేడియర్, ఎస్ఎం సోమశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రా యూనివర్సిటీలో ఎన్‌సీసీ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి చర్చించారు.

## అమెరికన్ రేడియోలో ఇసీ మెంబర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ ప్రసంగం







ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్‌కు అరుదైన అవకాశం వచ్చింది. అమెరికన్ నేషనల్ రేడియో కార్యక్రమంలో పాల్గొన్నారు. అకడమిక్ పరంగా విలువైన సమాచారాన్ని అందించి ప్రశంశలు పొందారు. ఈ సందర్భంగా యు.ఎస్.ఎ ఛార్లెట్ వద్ద మిచెల్ బ్రౌన్ ఈయనను అభినందించారు.

# సి.ఎస్.ఇ వైపే విద్యార్థుల మొగ్గు

**టాపర్ల తొలి ఛాయిస్ సీఎస్ఈదే**
**భవిష్యత్తు జాబ్ మార్కెట్ అంచనాలే కారణం**
**సీఎస్ఈ సర్టిఫికేట్‌తో బ్రైట్ ఫ్యూచర్ అనే అభిప్రాయం**
**అకడమిక్ గాను లేటెస్ట్ టెక్నాలజీతో కరిక్యులం**

**కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఇ) ఇటీవల కాలంలో అత్యంత క్రేజీ కోర్సుగా మారుతుంది. అందుకు కారణం జాబ్ మార్కెట్‌లో సీఎస్ఈ విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలు, వేతనాలు!! భవిష్యత్తులో సీఎస్ఈ ఐటీ విభాగాల్లో లక్షల సంఖ్యలో కొలువులు లభిసాత్యయనే అంచనాలున్నాయి. దీంతో డిప్లమో నుండి బీటెక్ వరకూ స్థానిక ఇంజినీరింగ్ కాలేజిల నుండి ప్రతిష్టాత్మక ఐఐటీ వరకూ టాప్ ర్యాంకర్ల తొలి ఛాయిస్‌గా సీఎస్ఈ నిలుస్తోంది. ఈ నేపథ్యంలో సీఎస్ఈపై ఉన్న క్రేజీ కి కారణాలు, ఈ బ్రాంచ్ ద్వారా లభించే నైపుణ్యాలు.. కెరీర్ స్కోప్ పై ప్రత్యేక కథనం**



**(ఏయూ న్యూస్)**

- గత ఐదేళ్లుగా ఎన్ఐటీలు, ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే జేఈఈ-మెయిన్, అడ్వాన్స్‌డ్ పరీక్షల టాపర్లు సీఎస్ఈ బ్రాంచ్‌ను ఎంచుకుంటున్నారని స్పష్టం చేస్తున్న గణాంకాలు
- ఐఐటీల్లో రెండు వేల లోపు ర్యాంకుతో సీఎస్ఈ సీట్లు భర్తీ అవుతున్నాయి.
- ఎన్ఐటీల్లోనూ 6 వేల నుంచి 8వేల లోపు ర్యాంకుతోనే సీఎస్ఈ సీట్లు భర్తీ అయిపోతున్న పరిస్థితి. హెూంస్టేట్ కోటాలో మాత్రం సీఎస్ఈ బ్రాంచ్ సీట్లు వేయిలోపు ర్యాంకుతోనే భర్తీ అవుతుండడం గమనార్హం.
- రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఎంసెట్, ఈఏపీసెట్‌లను పరిగణనలోకి తీసుకున్నా, జనరల్ కేటగిరీలో 5వేల నుంచి 6వేల ర్యాంకు తోనే ఈఎస్ఈ సీట్లకు అవకాశం
- రాష్ట్ర స్థాయిలో టాప్ ఇనిస్టిట్యూట్స్‌లో 2000 లోపు ర్యాంకు తోనే సీఎస్ఈ సీట్లు భర్తీ
- డిప్లమో స్థాయిలోనూ, పాలిటెక్నిక్‌లో కంప్యూటర్ ఇంజినీరింగ్ బ్రాంచ్‌కు మొగ్గు చూపుతున్న విద్యార్థులు
- స్థూలంగా సీఎస్ఈ బ్రాంచ్‌కు ప్రస్తుతం విద్యార్థుల్లో నెలకొన్న క్రేజ్‌కు నిదర్శనాలివి

## అన్నిరంగాలు. ఆటోమేషన్

ప్రస్తుతం ఐటీ, ఐటీఈఎస్ మొదలు సర్వీస్ సెక్టార్ వరకూ అన్ని రంగాలు ఆటోమేషన్ బాట పడుతున్నాయి. తమ కార్యకలాపాలను డిజిటల్ ఆన్‌లైన్ రూపంలో అందించే విధంగా చర్యలు తీసుకుకుంటున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి కొత్త టెక్నాలజీ ద్వారా తమ కార్యకలాపలాలను నిర్వహిస్తున్నాయి. ఈ డిజిటల్ కార్యకలాపాలకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్ వంటి టెక్నాలజీలకు సైతం అనుసరిస్తున్నాయి. వీటన్నిటినీ సమర్థంగా నిర్వహించాలంటే.. అందుకు అవసరమైన ప్రోగ్రామింగ్, కోడింగ్, నెట్‌వర్కింగ్ తదితర నైపుణ్యాలు అవసరం. ఇవి సీఎస్ఈ బ్రాంచ్ విద్యార్థులకు ఉంటాయయని భావిస్తూ.. నియామకాల పరంగా వారికి పెద్దపీట వేస్తున్నారు.

## ఘనంగా అవకాశాలు

వరల్డ్ ఎకనామిక్ ఫోరవమ్, నాస్‌కావమ్ సీఐఐ, వంటి పలు సంస్థల అంచనాల ప్రకారం - ఐటీ సాఫ్ట్‌వేర్ నియామకాలు రానున్న రోజుల్లో లక్షల సంఖ్యలో జరగనున్నాయి. మొత్తం ఐటీ నియామకాల్లో ఆటోమేషన్ ప్రొఫెల్స్‌లోనే దాదాపు 50శాతం ఉద్యోగాలు లభిస్తున్నాయి.

వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ అంచనాల ప్రకారం 2028 నాటికి సాఫ్ట్‌వేర్, అనుబంధ విభాగాల్లో అంతర్జాతీయంగా దాదాపు పది బిలియన్ ఉద్యోగాలు లభించనున్నాయి.

నాస్‌కామ్ వర్గాల అంచనా ప్రకారం 2025 నాటికి ఐటీ, ఆటోమేషన్ ప్రొఫెల్స్‌లో మన దేశం దాదాపు 30 లక్షల కొలువులు అందుబాటులోకి రానున్నాయి. 2025 నాటి ఏటా 13 నుంచి 15 శాతం చొప్పున ఐటీ జాబ్ మార్కెట్‌లో వృద్ధి నమోదు అవుతుందని పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. ఈ గణాంకాలు కూడా విద్యార్థులు సీఎస్ఈ బ్రాంచ్ వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి.

## కరిక్యులంలోనూ నూతన అంశాలు

ఇండస్ట్రీ వర్గాలు ఆటోమేషన్ బాట పడుతుండడంతో సంబంధిత నైపుణ్యాలను అకడమిక్ స్థాయిలోనే విద్యార్థులకు అందించడానికి ఏఐసీటీఈ నాలుగేళ్ల క్రితమే కరిక్యులంలో మార్పులు చేసింది. ప్రస్తుతం అత్యంత ఆవశ్యకంగా మారుతున్న ఐఓటీ, ఆటోమేషన్ టెక్నాలజీ, బిగ్ డేటా అనాలసిస్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అంశాలను కూడా బీటెక్ కరిక్యులంలో పొందుపర్చింది. ఎలక్టివ్స్ విధానాన్ని సైతం ప్రవేశపెట్టింది. సీఎస్ఈ విద్యార్థులు తమ మేజర్ సబ్జెక్టుతో పాటు మార్కెట్ డిమాండ్ నెలకొన్న ఇతర సబ్జెక్టును సైతం అభ్యసించే అవకాశం కల్పించింది.

పలు ఎడ్‌టెక్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని విద్యార్థులు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను ఆన్‌లైన్ లెర్నింగ్ ద్వారా పొందేందుకు చర్యలు తీసుకుంది. ఫలితంగా టైర్-1 మొదలు స్థానిక ఇన్‌స్టిట్యూట్‌లో చేరిన విద్యార్థులు సైతం ఇండస్ట్రీ వర్గాలకు అవసరమైన తాజా నైపుణ్యాలను పెంచుకోవడానికి మార్గం ఏర్పడింది.

## కోర్ నైపుణ్యాలివే

సీఎస్ఈలో అడుగు పెట్టే విద్యార్థులు ముఖ్యంగాంద కంప్యూటర్ ప్రోగ్రామింగ్, నెట్‌వర్కింగ్, అల్గారిథవమ్స్, ప్రొగ్రామింగ్ లాంగ్వేజెస్, ప్రొగ్రాం డిజైన్, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, కంప్యూటర్ హార్డ్‌వేర్, ఆపరేటింగ్ సిస్టమ్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డెటా బేస్, డేటా స్ట్రక్చర్స్, తదితర అంశాలను అధ్యయనం చేస్తారు. వీటితో పాటు అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటున్న కోడింగ్‌పైనా పట్టు సాధించేలా బోధన విధానం అమలవుతోంది. ఫలితంగా సీఎస్ఈ సర్టిఫికెట్ పోందేనాటికి అభ్యర్థులు జాబ్ రెడీ, స్కిల్స్ సొంతం చేసుకునే అవకాశం లభిస్తోంది. ఇండస్ట్రీ వర్గాల అభిప్రాయాలు, పలు సర్వేల ప్రకారం - ఇప్పటికే సీఎస్ఈ విద్యార్థుల్లో ఆశించిన స్థాయిలో కోడింగ్, ప్రోగ్రామింగ్‌పై పట్టు ఉండల్లేదు. ఈ విషయంలో అకడమిక్ స్థాయిలో మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సీఎస్ఇలో రేరే విద్యార్థులు ఇనిస్టిట్యూట్ స్థాయి అకడమిక్స్ అభ్యసనానికి పరిమితం కాకుండా అందుబాటులో ఉన్న ఆన్‌లైన్, మూక్స్ వంటి మార్గాల ద్వారా తాజా నైపుణ్యాలు పెంచుకోవాలి. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ కార్యకాలాపాలకు వెన్నెముకగాద నిలిచే కోడింగ్, ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్‌లో నైపుణ్యాలు పెంచుకోవడానికి కృషి చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

## విభిన్న ప్రొఫైల్స్

సీఎస్ఈ బ్రాంచి పూర్తఇ చేసినవారికి విభిన్న ప్రొఫైల్స్‌లో ఉద్యోగాలు లభిస్తున్నాయి. ప్రధానంగా కంప్యూటర్ ప్రోగ్రామర్, సిస్టవమ్ డాటాబేస్ అడ్మినిస్ట్రేటర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, సాఫ్ట్‌వేర్ డెవలపర్, సిస్టమ్ డిజైనర్, రీసెర్చ్ అనలిస్టు తదితర జాబ్స్ ప్రొఫైల్స్ ముందంజలో నిలుస్తున్నాయి. ఏఐ ఇంజనీర్, క్లౌడ్ ఆర్కిటెక్ట్, సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రామర్, రోబోటిక్స్, ప్రొసెస్ ఇంజనీర్, బ్లాక్ చైన్ డెవలపర్ వంటి ఉద్యోగాలు లభిస్తున్నాయి. సంబంధిత విభాగాల్లో నైపుణ్యాలున్న వారికి ఆయా సంస్థలు రూ.8లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ వార్షిక వేతనం అందిస్తున్నాయి. ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్టాత్మక ఇనిస్టిట్యూట్స్‌లో క్యాంపస్ డ్రైవ్స్ ద్వారా ఆటోమేషన్ ప్రొఫైల్స్‌లో రూ.30లక్షల వార్షిక సగటు వేతనంతో కొలువులు ఖరారవుతన్నాయి.

## ఈస్కిల్ ఉంటేనే రాణింపు

సీఎస్ఈలో చేరేందుకు అత్యధిక శాతం మంది విద్యార్థులు ప్రాధాన్యమిస్తూ, ఆ బ్రాంచ్‌తో ఏదో ఒక కాలేజిలో చేరదామని ఆశిస్తున్నారు. అకడమిక్‌గా సీఎస్ఈ కరిక్యులంపై పట్టు సాధించేందుకు మ్యాథమెటికల్ స్కిల్స్, కంప్యూటేషనల్ థింకింగ్, క్రిటికల్ ఎవాల్యుయేషన్, ప్రొబ్లమ్ సాల్వింగ్ కెపాసిటీ, ప్రాబ్లమ్ ఐడెంటిఫైయింగ్ కెపాసిటీ ఉండాలి. అప్పుడే ఈ బ్రాంచిలోని సబ్జెక్టులను సులువుగా ఆకలింపు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. అదే విధంగా తాజా నైపుణ్యాలను వేగంగా నేర్చుకోగలరని నిపుణులు పేర్కొంటున్నారు.

## కాలేజి ఎంపిక ఎలా

సీఎస్ఈలో చేరాలనుకుంటున్న విద్యార్థు లు ఇనిస్టిట్యూట్ ఎంపికలో అప్రమత్తంగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. విద్యార్థులు సదురు కాలేజిని ఎంచుకొనే ముం దు అక్కడి ఫ్యాకల్టీ, ప్రాక్టికల్స్, ల్యాబ్ వర్క్, ఇండస్ట్రీతో కాలేజి సంబంధాలు, ప్లేస్‌మెంట్స్ వంటివన్నీ పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవడం మేలు. ఒక వేళ తాము ఆసించిన కాలేజిలో సీటు రాని విద్యార్థులు తమ భవిష్యత్ స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు ఆన్‌లైన్ లెర్నింగ్ సాధనాలను వినియోగించుకోవాలని పేర్కొంటున్నారు.

## సీఎస్ఈ క్రేజ్ ముఖ్యాంశాలు

- ఇంజినీరింగ్ ఎంట్రన్స్ టాపర్ల తొలి ఛాయిస్‌గా నిలుస్తున్న బ్రాంచి సీఎస్ఈ
- ఐఐటీల్లో 3వేల లోపు ర్యాంకుతోనే భర్తీ అవుతున్న సీఎస్ఈ బ్రాంచ్ సీట్లు
- రాష్ట్ర స్థాయిలోనూ క్యాంపస్ కళాశాలల్లో రెండు వేల లోపు ర్యాంకుతో సీఎస్ఈ సీట్ల భర్తీ
- జాబ్ మార్కెట్‌లో సీఎస్ఈ విద్యార్థులకు ప్రాధాన్యం ఇస్తున్న కంపెనీలు
- 2025 నాటికి ఐటీ, ఆటోమేషన్ ప్రొఫెల్స్‌లో మన దేశం దాదాపు 30 లక్షల ఉద్యోగాలు లభించనున్నట్లు అంచనా
- ఆటోమేషన్ ప్రొఫైల్స్‌లో విద్యార్థులు చదివిన ఇనిస్టిట్యూట్ ఆధారంగా రూ.8లక్షల నుంచి రూ.30లక్షల వరకూ సగటు వార్షిక వేతనం.
- కోర్ నైపుణ్యాలతో పాటు ఇండస్ట్రీ 4.0 స్కిల్స్ కూడా నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.



ప్రస్తుతం సీఎస్‌సీ ఎంతో ప్రామఖ్యత కలిగి ఉంది. ప్రదానంగా ఈ కోర్సు చేసిన వారికి ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తున్నాయి. ప్రభుత్వంతో పాటు కార్పొరేట్ సంస్థల్లో కూడ డిజిటల్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున కంప్యూటర్ కోర్సులకు ప్రాధాన్యత కలిగి ఉంది. ప్రస్తుత మైక్రోసాఫ్ట్ సంస్థ ఉచితంగా ఆన్‌లైన్‌లో ఇచ్చే స్కిల్ ట్రైనింగ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. గ్లోబల్ ఛాలెంజ్‌ను ఎదుర్కోవాలంటే కంప్యూటర్ సైన్స్ ప్రధానంగా ఉంది. ఈ కోర్సు, చేసిన మేమందరం, చాలా సంతోషంగా ఉన్నాం. అలాగే వర్సిటీలో సీఎస్‌సీ విభాగంలో మౌలిక సదుపాయాల కల్పనకు వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. వీసీకి సీఎస్ఇ విద్యార్థుల తరపున కృతజ్ఞతలు

-డి.నందిని, సి.ఎస్.సి ఫైనల్ ఇయర్, ఆంధ్రా యూనివర్సిటీ

# సకాలంలో సిలబస్ పూర్తి చేయాలి

**అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**



ఏయూ న్యూస్, ఆగస్టు : ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఆగస్టు 22న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమావేశమయ్యారు. డిగ్రీ 2,4 సెమిస్టర్లు, సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణకు సంబంధించిన విషయాలను కళాశాల ప్రిన్సిపాల్స్‌తో చర్చించారు. సిలబస్‌ను పూర్తి స్థాయిలో సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సెప్టెంబర్ 19 నుండి పరీక్షలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎగ్జామినేషన్స్ డీన్ ఆచార్య డి.వి.ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చల్లా కృష్ణవీర్‌కు గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు



ఏయూ న్యూస్, ఆగస్టు : నేపాల్ గాంధీ పీస్ ఫౌండేషన్ ద్వారా సాఫ్ట్ స్కిల్స్ ఫ్యాకల్టీ డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ "గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు"కు ఎంపికయ్యారు. డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్ మహాత్మా గాంధీపై చేసిన పరిశోధనలకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక గ్లోబల్ అవార్డుకు ఎంపికయ్యారు. డాక్టర్ అభిషేక్ గాంధీ నాన్ వెర్బల్ కమ్యూనికేషన్‌తో సహపరిశోధన ప్రాజెక్టులను పూర్తి చేశారు. గాంధీ వెర్బల్ కమ్యూనికేషన్, గాంధీ వర్సెస్ హిట్లర్ కమ్యూనికేషన్, గాంధీయన్ మాస్ కమ్యూనికేషన్, వారి అప్రోచ్‌లో తేడా, జాతీయ అంతర్జాతీయ జర్నల్స్‌లో మహాత్మాగాంధీపై36 పుస్తకాలు, 40 పరిశోధనా వ్యాసాలు ప్రచురించారు. ఆయన మహాత్మా గాంధీ యొక్క విభిన్న దృక్కోణాలు, గాంధీపై ఆయన చూపిన కృషిపై అనేక వర్క్‌షాప్‌లు, కార్యక్రమాలను నిర్వహించి ప్రసంగించినందుకు గాను గాంధీ గ్లోబల్ పీసీ అవార్డుకు ఎంపికయ్యారు.

